క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ దీపిక

దత్తిరాజేరు: గడసాం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు 51మందికి ప్రభుత్వం సమకూర్చిన ఎడ్యూటెక్ బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లను సర్పంచ్ నేతేటి దీపిక సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడులో భాగంగా కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.

స్టడీమెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు, వెంకటరమణ

గుర్ల: పెద్దబంటుపల్లి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం స్టడీమెటీరియల్‌ను భార్గవ్ హెల్ప్ లైన్ వ్యవస్థాపకుడు కంది వెంకటరమణ సోమవారం అందజేశారు. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు స్టడీమెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న సన్యాసినాయుడు,తదితరులు

గుర్ల: చోడవరం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, స్థానిక సర్పంచ్ తిరుమరెడ్డి పద్మావతితో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల పరిషత్ నుంచి మంజూరైన రూ.3 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు.స్థానిక నాయకులు టి.సురేష్, వరహానరసింహమూర్తి, అట్టాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి అంగన్‌వాడీ సిబ్బంది



అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిసిన సిబ్బంది

కొత్తవలస: మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామ అంగన్‌వాడీకేంద్రం కార్యకర్త దేగల రమణమ్మ,హెల్పర్ కె.లక్ష్మణకుమారి సోమవా రం విధుల్లో చేరారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, గ్రామపెద్దలు ఇల్లపు రమణ, బొడ్డు అప్పారావు, ఏడువాక నారాయణ సమక్షంలో కేంద్రాన్ని తెరిచారు.

కల్లుగీత కార్మికుల నిరసన

శృంగవరపుకోట: తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ సీపీఐ నేతృత్వంలో నియోజకవర్గ పరిధి కల్లుగీత కార్మికులు ఎస్.కోట పట్టణంలో సోమవారం నిరసన ర్యాలీ చేశారు. గీతకార్మికులు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.25 లక్షలు, వికలాంగులు అయితే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, రూ.6వేలు పింఛన్ ఇవ్వాలని, తాటిచెట్లకు నంబర్లు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌ఈబి సీఐ ధర్మారావుకు వినతి పత్రం అందజేశారు. సీపీఐ నేతలు పి.కామేశ్వరరావు,డి.అప్పలరాజు, మద్ది కృష్ణ, కె.భీముడు, గీత కార్మిక సంఘ ప్రతినిధులు పురం అప్పారావు, కె.కృష్ణ, కె.రమణ, రాడి అప్పారావు, కె.అప్పారావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

అరిగిపాలెంలో కబడ్డీ పోటీలు



ఉత్సాహంగా సాగుతున్న కబడ్డీ పోటీలు

వేపాడ: అరిగిపాలెం గ్రామంలో చుక్కమాంబ తీర్థం సందర్భంగా సోమవారం అండర్‌–17 విభాగంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 16 జట్లు పాల్గొంటున్నాయి. అలాగే రాయుడుపేటలో బంగారమ్మ తల్లి తీర్థం సందర్భంగా ఎడ్లు పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

బొండపల్లి/గంట్యాడ: బొండపల్లి, గంట్యాడ మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల తుది జాబితాలను ఆయా మండలాల తహసీల్దార్‌లు డి.జి.ఎం.ఎస్.ప్రసాదరావు, పి.నీలకంటేశ్వరరెడ్డి సోమవారం విడుదల చేశారు. బొండపల్లి మండలంలోని 52 పోలింగ్ కేంద్రాల్లో 40,067 మంది ఓటర్లు ఉన్నారని. వీరిలో 19,649 మంది పురుషులు, 20,417 మంది స్త్రీలు, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నట్లు తహసీల్దార్ ప్రసాదరావు చెప్పారు.గంట్యాడ మండలంలో 52,122 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 25,400 మంది కాగా , మహిళా ఓటర్లు 26,720 మంది, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి వివరించారు.

శ్రీరామ.. జయ జయ రామ

అయోధ్య రామమందిరంలో లోకాభిరాముడు శ్రీరాముడు ప్రాణప్రతిష్ట కార్యక్రమం లోకానికే పండగ అయ్యింది.అయోధ్యలో సోమవారం బాల రాముడి ప్రతిష్ట సందర్భంగా అంతా రామనామంతో మార్మోగింది. ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాల్లోని రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శ్రీరాముని చిత్రపటాలతో జైశ్రీరామ్ అంటూ ఊరేగింపులు, శోభాయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు గ్రామాల్లో ఆలయాల వద్ద అన్నసమారాధన చేశారు. సాయంత్ర ఆలయాల వద్ద, ఇళ్ల ముంగిట్లో భక్తులు దీపారాధన చేశారు. –సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లిరూరల్(గరివిడి): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గరివిడిలో బైక్ ర్యాలీ



జామి: అట్టాడ రామాలయంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు



జామి: జామిలో శోభాయాత్ర చేస్తున్న భక్తులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో సీతారామ,లక్షణ విగ్రహాలను ఊరేగిస్తున్న పెద్దవీధి వాసులు



వేపాడ: వేపాడ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు, బీజేపీ నేతలు



చీపురుపల్లి రూరల్: రామలింగాపురంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, అనంతం దంపతులు, గ్రామస్తులు



కొత్తవలస: పాతసుంకరపాలెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద కోలాటం ఆడుతున్న మహిళలు



చీపురుపల్లి: చీపురుపల్లి రుంకానవీధిలోని ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తవలస: కొత్తవలసలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు



లక్కవరపుకోట: ఎల్.కోటలోని సంఘం వీధి రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చీపురుపల్లి: ఆంజనేయపురంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న వైఎస్సార్‌సిపి జిల్లాయువజన విభాగం ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ



గుర్ల: పాలవలస రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



బొండపల్లి: కనిమెరకలో సీతారామలక్ష్మణ విగ్రహాల ఊరేగింపు



చీపురుపల్లి: చీపురుపల్లి కస్పావీధిలో ఊరేగింపును ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసనాయుడు



గజపతినగరం: గజపతినగరం రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): తోండ్రంగి రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు,స్థానిక ప్రజాప్రతినిధులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో దాండియా ఆడుతున్న మార్వాడీ మహిళలు



మెరకముడిదాం: మెరకముడిదాంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు



బొండపల్లి: జె.గుమడాం అభయాంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం

చీపురుపల్లి నియోజకవర్గ ఓటర్లు 2,03,178

- వివరాలు వెల్లడించిన ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ఓటర్ల జాబితాను రూపొందించామని ఈఆర్ఓ, ఆర్డీఓ బి.శాంతి చెప్పారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గ ఓటర్ల జాబితా వివరాలను ఆమె వెల్లడించారు. నియోజకవర్గంలో 257 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,03,178 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు 1,01,574 కాగా మహిళా ఓటర్లు 1,01,595గా నమోదయ్యారని చెప్పారు. థర్డ్ జెండర్ ఓటర్లు 9 మంది ఉన్నారన్నారు. నియోజకవర్గంలో అనర్హులుగా ఉన్న 7,538 ఓటర్లను తొలగించామని, వీటిలో మృతి చెందిన ఓటర్లు 4,248 , షిఫ్టెడ్ ఓటర్లు 2,490, రిపీట్‌గా ఉన్న ఓటర్లు 800 మంది ఉన్నారని పేర్కొన్నారు. నూతన ఓటర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు ఇస్తామని,



ఓటర్ల వివరాలు వెల్లడిస్తున్న ఆర్డీఓ శాంతి

బీఎల్ఓల వద్ద కూర్చుని బూత్‌లు వారీగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాల తహసీల్దార్‌లు ఎం.సురేష్, టి.గోవిందరావు, విజయభాస్కర్, పద్మావతి, ఎన్నికల డీటీ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణ రాజు, బెల్లాన బంగారునాయుడు, సువ్వాడ అప్పలనాయుడు, టీడీపీ నాయకులు పైల బలరాం, గవిడి నాగరాజు, సారేపాక సురేష్, జనసేన నాయకుడు విసనగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మండల వైఎస్సార్‌సీపీ నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, అప్పలనరసయ్య

జామి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీ సభ్యులకు, నాయకులకు ఎస్.కోట, గజపతినగరం ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు,బొత్స అప్పనరసయ్య సూచించారు. కుమరాం గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల నూతన కమిటీ సభ్యులతో సోమవారం వారు ప్రమాణ స్వీకారం చేయించారు.పార్టీ మండల అధ్యక్షుడు గొర్లె రవికు మార్, యువజన విభాగం అధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.

సీతారామలక్ష్మణుల విగ్రహాల ప్రతిష్ట

దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి గ్రామ రామ మందిరంలో ఉన్న చిత్ర పటాల స్థానంలో సీతారామ,లక్ష్మణుల విగ్రహాలను సోమవారం అయోధ్యలో బాలరాముడికి ప్రాణప్రతిష్ట చేసిన ముహుర్తానికే ఇక్కడ ప్రతిష్టించారు. వేద పండితులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం పదివేల మంది భక్తులకు అన్నదానం చేశారు.



కోమటిపల్లి రామాలయంలో ప్రతిష్టించిన సీతారామలక్ష్మణుల విగ్రహాలు

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశాలు

లక్కవరపుకోట/ కొత్తవలస: ఎల్.కోట మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్ సమీపంలోని కల్యాణ మండపంలో మంగళవారం ఉదయం 10గంటలకు, కొత్తవలస మండలంలోని అర్ధన్నపాలెంలో ఎమ్మె ల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంపు ఆఫీస్ వద్ద సాయంత్రం 4గంటలకు ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజ రై ఈనెల 27న భీమిలిలో నిర్వహించనున్న సీఎం జగన్ బహిరంగసభ, వైఎస్సార్ ఆసరా, చేయూత సంబరాలపై చర్చించనున్నారని ఆయా మండలాల పార్టీ కన్వినర్లు గుమ్మడి సత్యనాయణ, ఒబ్బిన నాయుడు సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు హాజరు కావాలని కోరారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: పట్టణంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం మధ్యాహ్నం మండలస్థాయి వైఎస్సార్‌సీపీ సమావేశం నిర్వహించనున్నట్టు ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమా ర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు అతిథిగా హాజరుకానున్న సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, వేర్వేరు హోదాల్లో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, హాజరు కావాలని కోరారు.

చీపురుపల్లిలో..

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం చీపురుపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న ట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల సచివాలయ కన్వీనర్లు, వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, సర్పంచ్, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఎన్నికల శంఖారావ సభకు తరలిరండి

- ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్ బహిరంగ సభ
- వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలి
- పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, శ్రీనివాసరావు



జామి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, వేదికపై ఎమ్మెల్యే కడుబండి

జామి: విశాఖపట్నం జిల్లా భీమిలిలో ఈనెల 27న నిర్వహించనున్న ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారని,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని గజపతినగరం,ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కుమరాం గ్రామంలోని ఆర్తి కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యేలు ఇరువురూ అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగసభకు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు,నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, మండల పార్టీ కమిటీ,యువజన విభాగం సభ్యులు హాజరు కావాలన్నారు.ఈనెల25వ తేదీన ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో ఉన్న జామి మండలంలోని 13పంచాయతీలకు సంబంధించిన వైఎస్సార్ ఆసరాసంబరాలను జామిలో,గజపతినగరం మండలంలో ఉన్న 12 పంచాయతీలకు ఫిబ్రవరి–2న కుమరాంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరిలో వైఎస్సార్ చేయూత లబ్ధిదారుల సమావేశం ఉంటుందని తెలిపారు. ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, మండల యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పొంద్రంకి సంజీవి,రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, జేసీఎస్ కన్వీనర్ శీరెడ్డి చందునాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచారక్ గుడివాడ రాజేశ్వరరావు, జి ల్లా కార్యదర్శి తోట మధుసూదనరావు, వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు, ఏ.విజయలక్ష్మి పాల్గొన్నారు.

టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి..

వేపాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాల్లో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు.మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో నిర్వహించే సీఎం జగన్ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.అలాగే మండలంలో ఈనెలలో నిర్వహించనున్న ఆసరా, వచ్చే నెలలో నిర్వహించనున్న చేయూత సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేందుకు టీడీపీ వారు రోజుకు రూ.500 ఇచ్చి మనుషులను నియమించుకున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగన్నాథం,మండల యూత్ అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, యూత్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వేపాడ: మండల వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

గంట్యాడ: కొఠారుబిల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మంగళవారం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ వై.భవాని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.